అమ్మ ఆరోగ్యానికి ప్రభుత్వం అగ్రాసనం

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి
- గుండుగొలనుకుంటలో పౌష్టికాహారం కిట్ల పంపిణీ



ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంటలో గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లు అందిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకాతిరుమల: గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గుండుగొలనుకుంట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ రక్తహీనతను తొలగించేందుకు గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు.

వ్యయ ప్రయాసలతో గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు రాకూడదన్న ఉద్దేశంతోనే టేక్ హోమ్ కిట్లను అందిస్తున్నామన్నారు. అనంతరం ద్వారకాతిరుమలకు చెందిన దివ్యాంగుడు బెజ్జు ప్రసాద్‌కు ప్రభుత్వం ద్వారా త్రీ వీలర్ స్కూటీని ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ బండారు ధనలక్ష్మి, సొసైటీ చైర్మన్ గోపా నాగేశ్వరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జేవీ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

10న తాళ్లపూడి మండల పరిషత్ సమావేశం

తాళ్లపూడి: తాళ్లపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తామని ఎంపీడీవో వెంకటరమణ సోమవారం తెలిపారు. ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని తెలిపారు.

జీతాలు చెల్లించాలి

ఉండ్రాజవరం: ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర పూర్వ కార్యదర్శి వి.రాజగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కరం కోరుతూ, వినతిపత్రాన్ని రాజగోపాల్, కోట రాంప్రసాద్‌లు సోమవా రం ఉండ్రాజవరంలో డిప్యూటీ తహసీల్దార్ కె.పద్మావతికి అందజేశారు.

● ఆత్మీయ స్వాగతం



గోదావరి ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ రాత్రి బస చేసేందుకు సోమవారం రాజమహేంద్రవరం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆర్ట్స్ కళాశాల మైదానంలోని హెలిపాడ్ వద్ద స్వాగతం పలుకుతున్న గోపాలపురం, నిడదవోలు ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, జి.శ్రీనివాస్‌నాయుడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



అట్లపాడులో కొత్త రేషన్ కార్డులు అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, నాయకులు

నిడదవోలు రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని నిడదవోలు జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు అన్నారు. మండలంలోని అట్లపాడులో లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను, నూతనంగా నియమించిన నలుగురు వలంటీర్లకు నియామక పత్రాలను జెడ్పీటీసీ సభ్యుడు సూరిబాబు సోమవారం అందజేశారు. వలంటీర్లు బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్ఎస్‌వీ తమ్మారావు, నాయకులు కోపల్లె సత్యనారాయణ, కొయ్యే నరేష్‌బాబు, బీరా సిన్హా, వలంటీర్లు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గండేపల్లి: మండలంలోని మురారి శివారున డివైడర్ సమీపంలో విశాఖ వైపు నడచి వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తి(45)ని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని రోడ్డు సేఫ్టీ వాహన సిబ్బంది టి.అప్పారావు, ఏఎస్ స్వామి హుటాహుటిన గండేపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందాడు. అతడిని ట్యాంకర్ ఢీకొని వెళ్లిపోయిందని స్థానికులు చెబుతున్నారు. మృతుడి చేతిలోని సంచిపై నర్సీపట్నం అని ఉండటంతో ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు తెలుపు రంగులో ఉన్నాడు. శరీరంపై నలుపు రంగు టీ షర్ట్, లైట్ కలర్ ప్యాంటు ఉన్నాయి. ప్రమాదం జరిగిన ప్రదేశం రాజానగరం మండల పరిధిలోకి వస్తోందని, అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చామని గండేపల్లి పోలీసులు తెలిపారు.

యువకుడి దుర్మరణం

అనపర్తి: స్థానిక ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. అనపర్తికి చెందిన వి.శ్రీను (29) ఆదివారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై మితిమీరిన వేగంతో వెళ్తూ, రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఫుట్‌పాత్‌ను, రైలింగ్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయమవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి వీరరాఘవ ఫిర్యాదు మేరకు ఎస్సై పి.అప్పారావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

చిరునామా లేని చిన్నారులకు వ్యాక్సిన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి, చిత్రంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వరలక్ష్మి తదితరులు

కొవ్వూరు: మిషన్ ఇంద్రధనస్సులో భాగంగా కోరింత దగ్గు, ధనుర్వాతం, డిప్తీరియా వంటి ఐదు రకాల వ్యాధులు రాకుండా పట్టణంలోని 16 మంది చిన్నారులకు గుర్తించి సోమవారం వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక క్రిస్టియన్‌పేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి ప్రారంభించారు. ఈ 16 మందీ లోగడ వాక్సినేషన్ వేయించుకోని పిల్లలు. వీరంతా ఆధార్ కార్డుల్లేని, వలస కూలీల, యాచకులు, రోడ్ల వెంబడి తిరిగే చిరునామా లేని ఇతర వర్గాల పిల్లలు. ఇప్పటివరకూ వ్యాక్సిన్ వేయించుకోని ఐదేళ్ల లోపు వయసు గల చిన్నారులను గుర్తించి వాక్సిన్ వేస్తున్నామని డిప్యూటీ డీఎంహెచ్‌వో జి.వరలక్ష్మి తెలిపారు. మూడు నెలల కాలంలో మూడు దశల్లో ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆమె చెప్పారు. నెలలో ఒక వారం పాటు ఈ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈనెల 7 నుంచి 12 వరకు మిషన్ ఇంద్రధనస్సు నడుస్తుందన్నారు. ఆసుపత్రి వైద్యాధికారి టి.సుష్మ, డాక్టర్ షబీనా ఆలీ, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రేపు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

కొవ్వూరు: పురపాలక సంఘ పాలకవర్గ ప్రత్యేక సమావేశాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్టు చైర్‌పర్సన్ బావన రత్నకుమారి తెలిపారు. సభ్యులందరూ విధిగా హాజరు కావాలని కోరారు.

ఏడాది జైలు

రామచంద్రపురం: దొంగతనం కేసులో ముద్దాయిలకు కోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. ఎస్సై బి.సురేష్‌బాబు కథనం ప్రకారం.. ఒక దొంగతనం కేసులో పట్టణానికి చెందిన కె.సూర్యమణికంఠ, కె.సత్యప్రభుకిరణ్‌లను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో ఏజేఎఫ్‌సీఎం జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ సోమవారం తీర్పు ఇచ్చారని ఎస్సై తెలిపారు. ఏపీపీ బి.రామతులసి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

గద్దర్ మృతి పీడిత వర్గానికి తీరని లోటు

నిడదవోలు: ప్రజాకవి గద్దర్ మరణం పీడిత వర్గానికి తీరని లోటని జై భారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి డేవిడ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో సోమవారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గద్దర్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డేవిడ్‌కుమార్ మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి గద్దర్ చివరి వరకు జీవించిన త్యాగమూర్తి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2000లో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సభకు గద్దర్ హాజరయ్యారని గుర్తు చేసుకున్నారు. సమావేశంలో పిల్లి సురేష్‌కుమార్, కాట్రు వీర్రాజు, పుచ్చకాయల ప్రేమ్‌కుమార్, ఉసురుమర్తి సూరి, గుర్రం జేమ్స్ తదితరులు పాల్గొన్నారు

భవనం నుంచి పడి కార్మికుడి మృతి

కొవ్వూరు: నిర్మాణంలో ఉన్న భవనానికి రంగులు వేస్తున్న ఓ కార్మికుడు కింద పడి మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ బాబూరావు కథనం ప్రకారం.. పట్టణంలోని వేములూరు రోడ్డులో అవంతీ ఫీడ్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న ప్రాంతంలో సోమవారం ఈ సంఘటన జరిగింది. భవనానికి రంగులు వేస్తున్న కొత్తమాసు నరసింహామూర్తి ప్రమాదవశాత్తూ కాలు జారి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయం అవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి కుమారుడు అచ్యుత రామారావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India

రీజనల్ ఆఫీస్, కె.కె.ఎస్ కాంప్లెక్స్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/ 233227

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింది యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తులను అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినవి. [illegible] "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే" "ఉన్నది ఉన్నట్లుగానే" [illegible] కొనేందుకు 24.08.2023 తేదీన వెబ్‌సైట్ M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ఆన్‌లైన్‌లో ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

జంగారెడ్డిగూడెం బ్రాంచ్, ఫోన్ నెం. : 08821-225235

1. **ఋణగ్రహీత(లు), కో-ఆప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా :** 1. మెస్సర్స్ సియసోలి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ : చిట్టూరి సతీష్, డి.నెం. 11-9-577/6, శ్రీనిధి అపార్ట్‌మెంట్, సూర్య కాలేజ్ ప్రక్కన, జంగారెడ్డిగూడెం-534447. 2. చిట్టూరి సతీష్, తండ్రి : కృష్ణ, డి.నెం.11-9-577/6, శ్రీనిధి అపార్ట్‌మెంట్, సూర్య కాలేజ్ ప్రక్కన, జంగారెడ్డిగూడెం-534447. 3. చిట్టూరి వనితావాణి, భర్త : చిట్టూరి సతీష్, డి.నెం.11-9-577/6, శ్రీనిధి అపార్ట్‌మెంట్, సూర్య కాలేజ్ ప్రక్కన, జంగారెడ్డిగూడెం-534447.
బకాయి మొత్తం : రూ.56,56,278.40 పై. +తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా-534477, జంగారెడ్డిగూడెం, డి.నెం. 13-3-61 (పాత డి.నెం. 18-146), ఆర్.ఎస్.నెం. 290/2 లోని 567 చ॥గ॥ల విస్తీర్ణంలోని [illegible] శ్రీ చిట్టూరి సతీష్, తండ్రి: కృష్ణ గారికి చెందినది. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: కో-ఆపరేటివ్ బ్యాంక్, ఉత్తరం: దారి, దక్షిణం: చిట్టూరి భారతి గారి ఇల్లు.
రిజర్వు ధర : రూ.1,72,93,500/- **ధరావత్తు (10%) : రూ.17,29,350/-**
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.02591198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0802590

కొయ్యలగూడెం బ్రాంచ్, ఫోన్ నెం.: 08821-236265

2. **ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా:** 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ [illegible], ప్రొప్రైటర్: శ్రీమతి బోనగిరి రుక్మిణి, భర్త: బోనగిరి లక్ష్మణరావు, 10-30/3, షాపు నెం.3, [illegible] ఎదురుగా, టి.పి.గూడెం రోడ్, కొయ్యలగూడెం-534312, 2) శ్రీమతి బోనగిరి రుక్మిణి, భర్త: బోనగిరి లక్ష్మణరావు, డోర్ నెం.5-39, కాలేజ్ రోడ్, పరింపూడి, కొయ్యలగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534312, 3) శ్రీ బోనగిరి లక్ష్మణరావు, తండ్రి: [illegible], డోర్ నెం.5-39, కాలేజ్ రోడ్, పరింపూడి, కొయ్యలగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534312.
బకాయి మొత్తం: రూ.7,39,322.12 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర, పశ్చిమ గోదావరి జిల్లా, కొయ్యలగూడెం, పరింపూడి, కాలేజ్ రోడ్, డోర్ నెం.5-34, ఆర్.ఎస్.నెం.340/1 లోని 145.40 చ॥గ॥లు విస్తీర్ణంలో [illegible] (తేది.23.03.2016 నాటి [illegible] దస్తావేజు నెం.1930/2016 ప్రకారం ఆస్తి వివరము)
రిజర్వు ధర : రూ.6,50,000/- **ధరావత్తు (10%) : రూ.65,000/-**
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.08241198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొయ్యలగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0808245

నల్లజర్ల బ్రాంచ్, ఫోన్ నెం.:08818-277779

3. **ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా:** 1) నందమూరి శ్రీనివాస రావు, ఫ్లాటు నెం.308, 3వ అంతస్థు, [illegible] రెసిడెన్సీ, నల్లజర్ల, పశ్చిమ గోదావరి జిల్లా-534112. 2) శ్రీమతి నందమూరి [illegible], భర్త : నందమూరి శ్రీనివాస రావు, ఫ్లాటు నెం. 308, 3వ అంతస్థు, [illegible] రెసిడెన్సీ, నల్లజర్ల, పశ్చిమ గోదావరి జిల్లా-534112.
బకాయి మొత్తం: రూ.12,06,724.64 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఐటమ్. 1: పశ్చిమ గోదావరి జిల్లా-534112, నల్లజర్ల గ్రామం & పంచాయితీ, ఆర్ఎస్ నెం.300లో మొత్తం 950 చ॥గ॥ల స్థలం నందు [illegible] ఫ్లాట్ నెం.308, [illegible] 26 చ॥గ॥ల [illegible] శ్రీ నందమూరి శ్రీనివాస రావు గారి పేరున ఉన్నది. ఫ్లాట్ నకు హద్దులు : తూర్పు : వరండా, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం. 306, దక్షిణం : ఓపెన్ టు స్కై.
అపార్ట్‌మెంట్‌నకు హద్దులు : తూర్పు : [illegible] ఫ్లాటు నెం.42 స్థలం 113 అడుగులు, పడమర : [illegible] గారి స్థలం 115 అడుగులు మరియు [illegible], ఉత్తరం : 75 అడుగుల పంచాయితీ రోడ్, [illegible] గారి స్థలం, దక్షిణం : [illegible] 75 అడుగులు.
రిజర్వు ధర : రూ.20,19,000/- **ధరావత్తు (10%) : రూ.2,01,900/-**
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.23511198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లజర్ల బ్రాంచ్. IFSC Code UBIN0823511

పాలగూడెం బ్రాంచ్, ఫోన్ నెం. : 08812-288468

4. **ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా:** 1) మెస్సర్స్ [illegible], ప్రొ: కదియం హర్షవర్ధన్ (లేటు), తండ్రి: శ్రీ కదియం నాగ వెంకట హరిప్రసాద్, 9-12, జిల్లా కోర్టు ఎదురుగా, [illegible] హాస్పిటల్ రోడ్, [illegible], ఏలూరు-534002, 2) శ్రీ కదియం నాగ వెంకట హరి ప్రసాద్ (లేటు శ్రీ కదియం హర్షవర్ధన్ గారి చట్టరీత్యా వారసులు), తండ్రి: సూర్యచంద్రరావు, 1-170/2, [illegible] నగర్, వెంకటేశ్వర గుడి, [illegible], ఏలూరు-534001, 3) శ్రీమతి కదియం [illegible], (లేటు శ్రీ కదియం హర్షవర్ధన్ గారి చట్టరీత్యా వారసులు), భర్త: కదియం నాగ వెంకట హరిప్రసాద్, 1-170/2, [illegible] నగర్, వెంకటేశ్వర గుడి, [illegible], ఏలూరు-534001.
బకాయి మొత్తం: రూ.13,56,615.15 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు: [illegible] ఆర్.ఎస్.నెం.156/3 లోని 84.6 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాసిత భవనము శ్రీ కదియం నాగ వెంకట రవి ప్రసాద్, తండ్రి: సూర్యచంద్రరావు గారి పేరున గలదు. హద్దులు: [illegible]
రిజర్వు ధర: రూ. 19,78,000/- **ధరావత్తు (10%): రూ.1,97,800/-**
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.25061198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలగూడెం బ్రాంచ్. IFSC Code UBIN0825069

ప్రగడవరం బ్రాంచ్, ఫోన్ నెం.: 08823-274221

5. **ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా :** 1) శ్రీ గొర్ల సత్యవతి (గొర్ల సర్వారెడ్డి గారికి చట్టరీత్యా వారసురాలు), భర్త : గొర్ల సర్వారెడ్డి, ఇంటి నెం.7-63, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా, 2) శ్రీ గొర్ల శ్రీనివాస రెడ్డి, (గొర్ల సర్వారెడ్డి గారికి చట్టరీత్యా వారసులు), తండ్రి : గొర్ల సర్వారెడ్డి, ఇంటి నెం.7-63, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా, 3) శ్రీ [illegible] వరప్రసాద్ రెడ్డి, తండ్రి : కృష్ణారెడ్డి, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా.
బకాయి మొత్తం : రూ.13,71,240.40 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి మండలం, ప్రగడవరం గ్రామం, ప్రకాష్‌నగర్, ఆర్.యస్.నెం. 431-2 లోని ఎ.0.20 సెంట్లు లేదా 968 చ.గ.లు (ఎ.0.49 సెంట్లలోని) [illegible]
హద్దులు : ఉత్తరం : [illegible] గారి భూమి, దక్షిణం : 6 లింకులు వెడల్పు ఉమ్మడి భూమి, తూర్పు : 4 గజములు దారి, పడమర : 6 లింకులు వెడల్పు ఉమ్మడి భూమి.
రిజర్వు ధర: రూ. 53,10,000/- **ధరావత్తు (10%): రూ.5,31,000/-**

6. **ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా :** 1) శ్రీ పొట్లూరి సత్యనారాయణ, తండ్రి : [illegible], ఫ్లాటు నెం.401, [illegible], శ్రీనివాస ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, మారుతీనగర్, చింతలపూడి, ప.గో.జిల్లా, 2) శ్రీ [illegible], తండ్రి : [illegible], చింతలపూడి, ప.గో.జిల్లా.
బకాయి మొత్తం : రూ.5,14,770.72 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ప.గో.జిల్లా, చింతలపూడి, మారుతీనగర్, ఆర్.యస్.నెం.782/1, డి.నెం.17-61, శ్రీనివాస ఎన్‌క్లేవ్ నందలి రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.401 [illegible] పేరున కలదు. స్థలమునకు హద్దులు : ఉత్తరం : 72 అ.లు రోడ్డు, దక్షిణం : 72 అ.లు రోడ్డు, తూర్పు : 67 అ.లు రోడ్డు, పడమర : [illegible] గారి స్థలము. ఫ్లాటునకు హద్దులు : ఉత్తరం : [illegible] గారి ఫ్లాటు నెం.402, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర: రూ.16,20,000/- **ధరావత్తు (10%): రూ.1,62,000/-**
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.04131198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రగడవరం బ్రాంచ్. IFSC Code UBIN0804134

రామచంద్రరావుపేట బ్రాంచ్, ఏలూరు, ఫోన్ నెం. : 08812-230608

7. **ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా :** 1) శ్రీ [illegible], తండ్రి: [illegible], హెచ్.నెం.2-2-40, [illegible] వెనుక, [illegible], ఏలూరు-534001, 2) శ్రీమతి [illegible], హెచ్.నెం.2-2-40, [illegible] వెనుక, [illegible], ఏలూరు-534001.
బకాయి మొత్తం: రూ.9,24,608.50 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు: డాక్యుమెంట్ నెం.10695/05లో [illegible] ఏలూరు, [illegible], ఆర్.ఎస్.నెం.267/1,2 లోని 200 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాసిత [illegible] గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: రోడ్-45 అ॥లు, దక్షిణం: ఫ్లాట్ నెం.92-45 అ॥లు, తూర్పు: 24 వెడల్పు రోడ్డు-40 అ॥లు, పడమర: ఫ్లాట్ నెం.82-40 అ॥లు.
రిజర్వు ధర : రూ.12,00,000/- **ధరావత్తు (10%) : రూ.1,20,000/-**
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.04681198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామచంద్రరావు పేట బ్రాంచ్- ఏలూరు. IFSC Code UBIN0804681

తాళ్ళపూడి బ్రాంచ్, ఫోన్ నెం.: 08813-282245

8. **ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా :** 1) శ్రీ పోలిశెట్టి సుబ్బారావు (శ్రీమతి పోలిశెట్టి నాగలక్ష్మి గారి చట్టరీత్యా వారసురాలు), తండ్రి : [illegible], 4-147, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341. 2) శ్రీ పోలిశెట్టి సతీష్, (శ్రీమతి పోలిశెట్టి నాగలక్ష్మి గారి చట్టరీత్యా వారసుడు), తండ్రి : సుబ్బారావు, 4-147, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341. 3) శ్రీ [illegible], తండ్రి : వెంకటరావు, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341.
బకాయి మొత్తం : రూ.5,45,060.98 పై.+ తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర, పశ్చిమ గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, వేగేశ్వరపురం గ్రామం, [illegible] డోర్ నెం.4-147, ఆర్.యస్.నెం.[illegible] లోని 194 చ.గ.లు విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమి మరియు భవనము పోలిశెట్టి నాగలక్ష్మి గారికి చెందినది. ఆస్తికు హద్దులు : ఉత్తరం : 45"-పోలిశెట్టి [illegible] గారి స్థలము, దక్షిణం : 44"-పంచాయితీ రోడ్డు, తూర్పు : 39.9"-[illegible] గారి ఇల్లు & స్థలము, పడమర : 39" పంచాయితీ రోడ్డు.
రిజర్వు ధర : రూ.17,33,400/- **ధరావత్తు (10%) : రూ.1,73,340/-**
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.05531198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాళ్ళపూడి బ్రాంచ్. IFSC Code UBIN0805530

ఇ-వేలం తేది & సమయం : 24.08.2023 తేదీన మధ్యాహ్నం 2.00 గం.నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు
వేలం ముగిసే ముందు చివరి 10 ని॥ ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని॥లకు పొడిగించబడుతుంది.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది & సమయము : తేది. 23-08-2023, సాయంత్రం గం.4-00 ల వరకు

[illegible] బిడ్ మొత్తము పై బిడ్ పెంపుదల మొత్తము రూ.10,000/- అధికముగా ఉండవలెను. | బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై బాకీల్లో గల వివరములు : తెలిసినంత వరకు ఏమీలేవు

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు [illegible] https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. [illegible] www.unionbankofindia.co.in [illegible] ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదిన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇవ్వబడిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 07-08-2023, ప్రదేశం : ఏలూరు

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

75 కొత్త రేషన్ కార్డుల పంపిణీ


లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందిస్తున్న బూరుగుపల్లి సుబ్బారావు

ఉండ్రాజవరం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు అన్నారు. ఉండ్రాజవరం గ్రామానికి కొత్తగా మంజూరైన 75 రేషన్ కార్డులను సర్పంచ్ మెండే వెంకట్రావుతో కలసి సుబ్బారావు సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్లలో ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుదీప్తి, వీఆర్వోలు వేలిచేటి పాపారావు, బద్దా శ్రీనివాసు, పార్టీ నాయకులు దోనేపూడి సుధాకర్, నిమ్మన శ్రీనివాసు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఆభరణాల చోరుల అరెస్టు

నిడదవోలు రూరల్: మండలంలోని జీడిగుంట గ్రామంలో ఈనెల 4న నడిచి వెళుతున్న మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొని ఉడాయిస్తున్న ఇద్దరు దొంగలను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ ఆధ్వర్యంలో పోలీసులు విచారణ జరిపి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అలమూరుకు చెందిన వాసంశెట్టి వీరబాబు, చనుమోలు సాయి అనే వారిని సోమవారం అరెస్టు చేశారు. వారిద్దరూ కొంత కాలంగా నిడదవోలు పరిసర గ్రామాల్లో చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. నిందితుల వద్ద నుంచి 47 గ్రాములు తూగే రెండు బంగారు గొలుసులు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై సుభానీ పేర్కొన్నారు.

పోస్టాఫీసుల్లో జాతీయ పతాకాల విక్రయాలు


జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న అనంతపల్లి సబ్ పోస్టుమాస్టర్ గణేశ్వరరావు,సిబ్బంది

నల్లజర్ల: దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో తపాలా కార్యాలయాల్లో జాతీయ పతాకాలను విక్రయిస్తున్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామ వజ్రోత్సవాల సందర్భంగా గతేడాది పోస్టాఫీసుల్లో జెండాలు విక్రయించారు. ఈ ఏడాది కూడా హర్‌ఘర్ తిరంగా–2 పేరుతో జతీయ జెండాల అమ్మకాలకు తపాలా శాఖ ప్రణాళిక రూపొందించింది. గతంలో జాతీయ జెండాలను తపాలా కార్యాలయానికి వచ్చి తీసుకెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. అంతేగాకుండా రూ.25 చెల్లించి 20 ఇంటూ 30 అంగుళాల జాతీయ జెండాలను కొనుగోలు చేయవచ్చని అనంతపల్లి సబ్ పోస్టుమాస్టర్ గణేశ్వరావు తెలిపారు. కార్యాలయానికి రాలేని వారు వెబ్‌సైట్‌లో చిరునామా పొందుపరిస్తే 24 గంటలలో తపాలా సిబ్బంది వచ్చి జెండాలను అందజేస్తారని చెప్పారు. ఈ నెల 14వ తేదీ సాయంత్రం వరకూ జాతీయ జెండాలు విక్రయానికి అందుబాటులో ఉంటాయన్నారు. ప్రస్తుతం ఒక్కో సబ్ ఆఫీసులకు ఐదేసి జెండాలు ఇచ్చారన్నారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలంటూ ర్యాలీ

నిడదవోలు రూరల్: మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని జాయింట్ యాక్షన్ క్రిస్టియన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మణిపూర్ దారుణకాండను నిరసిస్తూ మండలంలోని సమిశ్రగూడెంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి గ్రామ పురవీధుల్లో జాయింట్ యాక్షన్ క్రిస్టియన్ కమిటీ సభ్యులు సోమవారం శాంతి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. మణిపూర్‌లో యువతులను నగ్నంగా ఊరేగించడం, అత్యాచారాలు, హత్యలకు పాల్పడడం దురదృష్టకరమంటూ వారు నినాదాలు చేశారు. ఈ ఘటనలకు కారణమైన, ప్రేరేపిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. సమిశ్రగూడెం సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్న ప్రియాంక, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, కేవీపీఎస్ నాయకులు జువ్వల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గెడ్డం రవీంద్రబాబు నిరసనకు మద్దతు తెలిపారు. స్థానిక పాస్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సమిశ్రగూడెంలో శాంతి ర్యాలీ చేస్తున్న జాయింట్ యాక్షన్ క్రిస్టియన్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు
చాగల్లులో..

చాగల్లు: మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ చాగల్లు క్రైస్తవ ఐక్య, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. మణిపూర్‌లో శాంతి నెలకొనాలంటూ చాగల్లు మెయిన్ బజార్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో బహుజన రచయితల వేదిక రాష్ట్ర సభ్యుడు కవి నేలపూరి రత్నాజీ, స్థానిక పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

పంపిణీకి ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం

నల్లజర్ల: ఈనెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమానికి సర్వం సిద్ధం చేసినట్టు పోతవరం పీహెచ్‌సీ డాక్టర్ ఎల్. రాజశేఖరం తెలిపారు. నులి పురుగుల నివారణ పోస్టర్‌ను మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఎంపీడీఓ ఎం.రాజశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు వారికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా అందిస్తారని వీటిని తప్పనిసరిగా వేయాలని ఎంపీడీఓ సూచించారు. ఎంపీహెచ్ఓ సత్యం, పిహెచ్ఎన్ ఇందిర, ఏఎన్ఎం గౌతమి,ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలో ఈనెల 10న నులి పురుగులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు ఉండ్రాజవరం పీహెచ్‌సీ డాక్టర్ రాజనాల ప్రసాద్ అన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు అధ్యక్షతన సోమవారం నులి పురుగుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉండ్రాజవరం పీహెచ్‌సీ సీహెచ్‌వో సుబ్రహ్మణ్యం, ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం


నిడదవోలు పట్టణంలో నాలుగు లైన్ల సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, మునిసిపల్ చైర్మన్ ఆదినారాయణ

- ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- ప్రధాన రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

నిడదవోలు: పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. రూ.మూడు కోట్ల వ్యయంతో స్థానిక పాటిమీద సెంటర్ నుంచి గణపతి సెంటర్ వరకూ జరిగిన ప్రధాన రోడ్డు విస్తరణ, ఆధునీకరణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులకు ఆయన తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వర్షాలు కురిస్తే ఒక్క చుక్క నీరు కూడా రోడ్లపై నిల్వ లేకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా నాలుగు లైన్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వాల్స్‌ను ఎత్తు చేసి వాటికి కాంక్రీటు కవర్ శ్లాబ్‌లు నిర్మించాలన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్తు దీపాల నిర్వహణ, మెరుగైన పారిశుద్ధ్యంపై దృష్టి సారించామన్నారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా విశాలమైన రోడ్లను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ సుధాకర్, ఈఈ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ పట్టణ కార్యదర్శి గాజుల రంగారావు, కౌన్సిలర్లు ఎస్కే వజీరుద్దీన్, కామిశెట్టి సత్యనారాయణ, కొత్తపల్లి సుప్రియ, అహ్మదున్నీషాబేగం, ఎండి షకీరాబేగం, గోపిరెడ్డి శ్రీనివాస్, దాకే అనిల్‌కుమార్, తోలేటి కోటేశ్వరరావు, మున్సిపల్ డీఈ మాధవి, ఏఈ హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ వద్దు

ఉండ్రాజవరం: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత తగ్గకుండా చూడాలని ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి సూచించారు. ఉండ్రాజవరం నెంబర్–1 ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆమె సందర్శించారు. విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. భోజనం ఎలా ఉందని ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటకాలను పరిశీలించి, రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

వంట చేసే పరిసరాలు శుభ్రంగా ఉండాలని, వంటకాలు రుచికరంగా చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పాలాటి శరత్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ యల్లారేశ్వరి

నేడు ముక్కామలలో గడప గడపకూ..

పెరవలి: నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు మండలంలోని ముక్కామల గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ సోమవారం తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు


కాకరపర్రులో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న దృశ్యం

పెరవలి: లయన్స్ క్లబ్ పెరవలి శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కాకరపర్రు అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. 15 మంది గర్భిణులకు చీర, సారె, గాజులు, పసుపు, కుంకుమ ఇచ్చి ఘనంగా సీమంతాలు జరిపారు. అలాగే ఆరుగురు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఆ క్లబ్ అధ్యక్షుడు కోలా సీతయ్యనాయుడు సారథ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన ఆరు గంటల లోగా బిడ్డకు ముర్రిపాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. మేడిచెర్ల భాస్కర శివకుమార్, పాలా వెంకటేశ్వరరావు, తోట సురేష్, కొమ్మిశెట్టి రాము, పాలా పద్మ, సలాది ఉదయ భాస్కరరావు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా 'కొత్త'

చాగల్లు: ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చాగల్లుకు చెందిన ఆంజనేయులు నియమితులయ్యారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కొత్త బాలమురళీకృష్ణ చేతుల మీదుగా తాను నియామక పత్రాన్ని అందుకున్నట్లు ఆంజనేయులు సోమవారం తెలిపారు. ఆంజనేయులును స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు అభినందించారు.